ప్రజాశక్తి

## నేడే ఏపీ ఎంసెట్ ఫలితాలు

ఈనాడు, అమరావతి: ఏపీ ఎంసెట్ ఫలితాలు బుధవారం మధ్యాహ్నం 12గంటలకు విజయవాడలో మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు విడుదల చేయనున్నారు. ఫలితాలు విడుదలయ్యాక విద్యార్థులు దరఖాస్తులో పేర్కొన్న మొబైల్ నంబర్లకు ర్యాంకులను సంక్షిప్త సందేశాల ద్వారా పంపించనున్నారు. ఎంసెట్ ఫలితాలను www.eenadu.net, www.eenadupratibha.net వెబ్‌సైట్‌ల ద్వారా తెలుసుకోవచ్చు.

### టీవీ తెరపై ఎంసెట్ ఫలితాలు

ఎంసెట్ ఫలితాలు టీవీ తెరపై ప్రత్యక్షం కానున్నాయి. ఏపీ ఫైబర్‌నెట్, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీలు ఎంసెట్ విద్యార్థుల కోసం ఈ మేరకు ఏర్పాట్లు చేశాయి. విజయవాడలో బుధవారం ఫలితాలు విడుదలయ్యాక... ఎంసెట్ ఫలితాల పేరుతో టీవీ తెరపై ప్రత్యేక సూచీ కనిపిస్తుంది. ఫైబర్ నెట్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు ఆ సూచీని ఎంపిక చేసుకొని హాల్ టికెట్ నెంబర్ టైప్ చేయగానే ఫలితాలు కనిపిస్తాయి.

Estd. 1938
ఆంధ్రప్రభ
Journalism first!
బుధవారం 2, మే 2018

## నేడు ఎంసెట్ ఫలితాలు

- వివిధ వెబ్‌సైట్లలో అందుబాటులోకి
- విజయవాడలో మ.12 గం॥లకు గంటా విడుదల

అమరావతి, ఆంధ్రప్రభ: బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు విజయవాడలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు ఎంసెట్-2018 ఫలితాలను విడుదల చేయనున్నారు. గత నెల 22 నుంచి 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఎంసెట్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్‌లో కూడా ఎంసెట్‌ను విజయవంతంగా నిర్వహించారు. ర్యాంకులను కూడా నేడు మంత్రి గంటా ప్రకటించనున్నారు. ఫలితాలు విడుదలైన తర్వాత దరఖాస్తులో పేర్కొన్న మొబైల్ నెంబర్లకు సంక్షిప్తం సందేశం ద్వారా ఫలితాలను పంపించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఫలితాలను వివిధ వెబ్‌సైట్ల ద్వారా కూడా అందుబాటులో ఉంచుతున్నారు. కాకినాడ జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో ఈసారి ఎంసెట్ నిర్వహించారు. ఇంజనీరింగ్ విభాగంలో 1,90,924 మంది ప్రవేశ పరీక్ష రాశారు. ఇంజనీరింగ్ పరీక్ష22, 23, 24 తేదీల్లో నిర్వహించారు. అగ్రికల్చర్‌కు పరీక్షను 25న నిర్వహించిన సంగతి విదితమే. అగ్రికల్చర్ పరీక్షకు 76,686 మంది హాజరయ్యారు. ఈసారి పరీక్షలను ఎంతో పకడ్బందీగా నిర్వహించారు. 43 రీజినల్ సెంటర్లు, హైదరాబాద్‌లో ఆరు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మొత్తంగా 2,75,995 మంది ఎంసెట్‌కు దరఖాస్తు చేసుకున్నారు.మొత్తం 137 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇంజనీరింగ్ మాస్టర్‌కాపీ (ప్రశ్నాపత్రం), ప్రాథమిక కీను సంస్థ వెబ్‌సైట్‌లో పొందుపర్చేలా చర్యలు తీసుకున్నారు. గతంలో మే 5న ఫలితాలు విడుదల చేస్తే ఈసారి రెండు రోజుల ముందుగానే ఫలితాలను విడుదల చేసేందుకు చర్యలు తీసుకున్నారు.